Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

APTEL:2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 166 | Tuesday : 08.06.2025 | Price : 3/- | Pages : 4

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :166 | మంగళవారం 10 జూన్ 2025 | వెల : 3 | పేజీలు : 4

WANTED
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి సెల్ : 9440815774

*చాలా నియోజకవర్గాల్లో వైసీపీ ద్వితీయ శ్రేణి నేతలు టీడీపీలో చేరుతున్నారు. వీరి వల్ల అనేక సమస్యలు వస్తున్నాయని.. టీడీపీలో చేరి.. టీడీపీ కార్యకర్తలుగా మారి.. టీడీపీ నేతలను హత్యలు చేస్తున్నారన్న ఆరోపణలు ఈ క్రమంలో పార్టీ నాయకత్వం చేరికలపై ఆంక్షలు విధించింది. సాధారణంగా అధికారంలో ఉన్న పార్టీల్లోకి పెద్ద ఎత్తున వలసలు వస్తాయి. ప్రతీ సారి ఇదే సమస్య ఉంటుంది. ఈ సారి మూడు పార్టీల కూటమిగా ఎన్నికల్లో పోటీ చేసి గెలిచింది.*

# టీడీపీలో కోవర్టుల కలకలం



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, విజయవాడ**

తెలుగుదేశం పార్టీలో కోవర్టులు చేరుతున్నారన్న ప్రచారంతో ఆ పార్టీ అప్రమత్తమయింది. చాలా నియోజకవర్గాల్లో వైసీపీ ద్వితీయ శ్రేణి నేతలు టీడీపీలో చేరుతున్నారు. వీరి వల్ల అనేక సమస్యలు వస్తున్నాయని.. టీడీపీలో చేరి.. టీడీపీ కార్యకర్తలుగా మారి.. టీడీపీ నేతలను హత్యలు చేస్తున్నారన్న ఆరోపణలు కూడా వస్తున్నాయి. స్వయంగా చంద్రబాబు నాయుడు ఇటీవల టీడీపీ కార్యకర్తల హత్యల విషయంలో ఇదే జరిగిందని పార్టీ ప్లీనరీలో చెప్పారు. కోవర్టులు ఉన్నారని వారిని ఏరివేస్తానని హెచ్చరించారు. ఈ క్రమంలో పార్టీ నాయకత్వం చేరికలపై ఆంక్షలు విధించింది. సాధారణంగా అధికారంలో ఉన్న పార్టీల్లోకి పెద్ద ఎత్తున వలసలు వస్తాయి. ప్రతీ సారి ఇదే సమస్య ఉంటుంది. ఈ సారి మూడు పార్టీల కూటమిగా ఎన్నికల్లో పోటీ చేసి గెలిచింది. వైసీపీ పూర్తి గా సమస్యల్లో పడటం,ద్వితీయ శ్రేణి నాయకులు తమ అవసరాల కోసం ఈ మూడు పార్టీల్లో ఒక దాంట్లో చేరేందుకు ప్రయత్నించడం కామన్ గా మారిపోయింది. జిల్లా స్థాయి నేతల చేరికల విషయంలో మూడు పార్టీలు కలిసి నిర్ణయం తీసుకుంటున్నాయని చెబుతున్నారు. అయితే కింది స్థాయి .. గ్రామ స్థాయి క్యాడర్ విషయంలో మాత్రం పార్టీ నేతలు స్వచ్ఛగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. అయితే అలా చేరుతున్న వారిలో కోవర్టులు, నేరగాళ్లు ఉండటం ఆ పార్టీకి సమస్యగా మారింది. కోవర్టుల విషయంలో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడుకు స్పష్టమైన సమాచారం ఉండటంతో పలుమార్లు పార్టీ వేదికలపై సూటిగానే హెచ్చరికలు జారీ చేశారు. రాజకీయంగా అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీ కోసం కష్టపడిన వారి అవకాశాలను కొట్టేయడానికి చాలా - మిగతా3లో

## వర్తమానాన్ని వదిలేసి.. 2047 గురించి కలలా?



- కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ
- గత 11 ఏళ్లుగా ఎలాంటి జవాబుదారీతనం లేకుండా కేవలం ప్రచారం మాత్రమే కొనసాగిస్తోంది
- ముంబయి నుంచి వస్తున్న విషాద వార్త దేశంలోని వాస్తవికతను ప్రతిబింబిస్తోంది

## 11 ఏళ్ల మోదీ పాలన స్వర్ణయుగం



- ఈ పదకొండేళ్లలో ఆర్థిక పునరుద్ధరణ, సామాజిక న్యాయం, సాంస్కృతిక గౌరవం, జాతీయ భద్రతతో కొత్త శకాన్ని దేశం చూస్తోంది
- కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

## తొక్కిసలాట కేసులో మరో మలుపు..



- కర్ణాటక హైకోర్టుకు ఆర్‌సీబీ
- తమపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లను కొట్టివేయాలని కోరాయి.
- తొక్కిసలాటకు దారితీసిన క్రౌడ్ మేనేజ్మెంట్‌లో తమ పాత్ర ఏమీ లేదని ఆర్‌సీఎస్ఎల్ తమ పిటిషన్



## ‘మోదీ 3.0’కు 11 ఏళ్లు

- వికసిత్ భారత్ ఎజెండానే తమ లక్ష్యం
- ఈ ఏడాది పాలనలో ఆపరేషన్ సింధూర్ , వక్ఫ్ సంస్కరణలు, ప్రపంచ దేశాల్లో భారత దేశ ఖ్యాతి పెరిగింది
- ఇటీవలే నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఆవిర్భవించింది
- త్వరలోనే మూడో స్థానానికి చేరుతాం
- ప్రధాని మోదీ సంచలన ట్వీట్

# రెండు నెలల్లో సేవలన్నీ వాట్సప్‌లో

- పపంచంలో యువత ఎక్కువగా ఉన్న దేశం ఇండియా
- డీప్ టెక్‌తో టెక్నలజీ బాగా పెరిగిందన్నారు
- వాట్సప్ గవర్నెన్స్‌తో ఆన్‌లైన్ సేవలు అందుతున్నాయి
- రాబోయే రోజుల్లో డేటా నాలెడ్జి, టూల్స్ అన్ని రెడీగా ఉంటాయి
- అన్ని నియోజవర్గాల్లో ఎంఎస్ఎంఈల ఏర్పాటు: చంద్రబాబు
- "టెక్నాలజీ అనేది గేమ్ ఛేంజర్.. భవిష్యత్‌లో అదే కీలకం
- భవిష్యత్‌లో యుద్ధాలు కూడా డ్రోన్లతోనే జరుగుతాయి
- ఈ నెలలోనే తల్లికి వందనం అమలు చేస్తాం
- అమరావతి సెల్ఫ్ ఫైనాన్సింగ్ ప్రాజెక్టు
- విశాఖను ముంబయిలా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నాం



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈలు ఏర్పాటు చేస్తామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. సేవారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. సేవారంగం నుంచి మనకు 6.3 శాతం ఆదాయమే వస్తోందని, దానిని విస్తరిస్తే ఆదాయం పెరుగుతుందని తెలిపారు. "టెక్నాలజీ అనేది గేమ్ ఛేంజర్. భవిష్యత్‌లో అదే కీలకం. భవిష్యత్‌లో యుద్ధాలు కూడా డ్రోన్లతోనే జరుగుతాయి. ఈ నెలలోనే తల్లికి వందనం అమలు చేస్తాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు అమలు చేస్తాం. - మిగతా3లో

## ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు నీచుడు



- ఎంతో మంది ఉసురుపోసుకున్నాడు
- కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్
- పథకం ప్రకారమే ప్రభాకర్ రావు లొంగిపోయి సిట్ విచారణకు హాజరయ్యాడు
- అమెరికాలోనే ప్రభాకర్ రావుకు కేసీఆర్ కుటుంబంతో కౌన్సిలింగ్ తంతు పూర్తయ్యింది

## చైనాలో అందగాళ్లకు డిమాండ్

కౌగలించుకుటంటే ఐదు నిమషాలకు రూ. 600




## కాళేశ్వరం కమిషన్‌కు ఆన్సర్లే కాదు, ఆధారాలు ఇచ్చా

- మాజీ మంత్రి హరీష్ రావు
- కమిషన్ విచారణకు హాజరై రాజకీయాలు మాట్లాడటం సరికాదు
- రాజకీయాలు ఏమైనా ఉంటే రేపు మాట్లాడుతా
- అదే సమయంలో అన్ని నిజాలే చెప్పా

# రెస్కోలో గాడి తప్పుతున్న పాలన – ప్రమోషన్లకు మొండి చేయి

**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 09:**
ఏళ్ల తరబడి ఊడిగం చేస్తున్నా.... ప్రమోషన్లు దక్కక అవమా నాలు పడుతూ జీవితం గడుపు తున్న రెస్కో ఉద్యోగులకు మొండిచేయి మిగిలిం ది. పార్టీ నాయకుల అండదండలు ఉంటే చివరి బంతిలో కూర్చున్న పంచభక్ష పరమాన్నాలు తమ చేతికిందికే వస్తాయని నిరూపిత మైంది. కుప్పం రెస్కోలో ఉద్యోగ విరమణ చేసిన వ్యక్తు లకు సముచితస్థానం కల్పించి ప్రమోషన్ల కోసం ఎదురుచూస్తున్న వారికి రిక్తహస్తం చూపించా రు. తాజాగా కుప్పం రెస్కోలో ఈ విషయం హాట్ టాపిక్‌గా మారింది. ఎన్నో ఏళ్ల నుండి తాము చేస్తున్న ఉద్యోగాల లో ప్రమోషన్లు దక్కకుండా పోతాయా తాము ఒక వెలుగు వెలగ కుండా పోతామా అని ఎదురుచూసిన ఉన్నత స్థాయి ఉద్యోగు లకు నిరాశ మిగిలింది. ఇటీవల ఒక ఎండి ఉద్యోగ విరమణ అయితే మళ్లీ అదే వ్యక్తికి ఎండి పోస్టింగ్ ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వ ం, విద్యుత్ శాఖ ద్వారా ఉత్తర్వులు జారీ చేయించారు. ఎస్పీడీసీఎల్ పరిధిలో ఎంతోమంది నైపుణ్యం కలిగిన ఉద్యోగులు ఉన్నప్పటికీ ఉద్యోగ విరమణ పొందిన వ్యక్తికి కీలకమైన పోస్టింగ్ అప్ప జెప్పడం పట్ల వినియోగ దారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అంతేకా కుండా ఉద్యోగ విరమణ పొంది న ఆ ఉన్నత ఉద్యోగి పింఛన్‌తో పాటు గౌరవ వేతనం లక్షల్లో అందుకో వడంతో రెస్కో ఆదాయానికి మరింత గండి పడే అవకాశం ఉందని కుప్పంలో చర్చ జరుగుతోంది. గ్రామీణ ప్రాంతాలలో నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేసేందుకు ఏర్పాటుచేసిన రెస్కో నేడు రాజకీయ నేతలు, ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు తమకు కల్పవృక్షంగా మార్చు కుంటు న్నారని అపవాదు వినిపి స్తోంది. గ్రామీణ ప్రాంతా లలో నేటికీ ఎందరో రైతులు, వినియోగదారులు రెస్కో సేవలను అందుకుం టున్నారు. వినియోగ దారులు చెల్లించే రుసుముతోనే సంస్థఅభివృద్ధి బాటలో పయనిస్తోంది. అయితే ఇటీవల ఈ సంస్థ రాజకీయ నేతలకు ఉపాధి లభించే దిశగా అడుగులు వేస్తుండడంతో రెస్కో మను గడపై చర్చ నడుస్తోంది. గ్రామీణ ప్రాంతాలలో నాణ్యమైన విద్యుత్తును ప్రజలకు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకొని వినియోగ దారులకు డివిడెంట్ ఇవ్వాల్సిన అధికార గణం నేడుసొంత ఆస్తులు కూడబెట్టుకునే పనిలో నిమగ్న మైనా రని ప్రజలు చర్చించుకుంటున్నారు. రాష్ట్ర ముఖ్య మం త్రి నారా చంద్రబాబు నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పంలో రాష్ట్ర ప్రభుత్వం, ఏపీ ఎస్పీడీసీఎల్ అధికారులు ఈ విషయంపై దృష్టిసారించి ప్రజాధనాన్ని కాపాడి వినియోగదా రులకు మెరుగైన సేవలు అందించాలని ముక్తకంఠంతో కోరుతున్నారు.






## కుప్పం బిజెపి కన్వీనర్ శివశంకర్ తొలగింపు




**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్09:**
బిజెపి కుప్పం అసెంబ్లీకన్వీనర్‌గా ఉన్న జీ.శివశంకర్‌ను పార్టీకన్వీనర్‌గా తొలగిస్తూ బిజెపి చిత్తూరు జిల్లా అధ్యక్షులు జగదీష్ నాయుడు ఉత్తర్వులు జారీచేశారు. పార్టీ నియమ నిబంధనలకు విరుద్ధంగా క్రమశిక్షణ రాహిత్యంగా ప్రవర్తిం చిన శివశంకర్‌ను రాష్ట్రబిజెపిఆదేశాల మేరకు కుప్పం అసెంబ్లీకన్వీనర్ నుండి తొలగించినట్లు ఆయన పేర్కొన్నారు.కూటమి తరపున జరిగే ఎలాంటి కార్యక్రమాలకు కుప్పం బిజెపి ప్రతిని ధిగా శివశంకర్‌ను ఆహ్వానించకూడదని ఆయన. పేర్కొన్నారు. శివశంకర్ పార్టీ నుండి తొల గించిన ఆదేశాలు వెంటనే అమలు అవుతాయని తెలిపారు.

## యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న చెక్కునత్తం మణి



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 09:**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు సూచనలు మేరకు ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని యోగాంధ్ర కార్యక్రమం కుప్పం మండ లం చెక్కునత్తం సచివాలయంలో నిర్వ హించి అనంతరం మహిళలకు యోగ గురించి అవగహన, ర్యాలీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి, యూనిట్ ఇంచార్జి కనకరాజు, పార్టీ అధ్యక్షులు బీరప్ప, మునిరత్నం, పంచాయతీ కార్యదర్శి, సచివాల యం సిబ్బంది, సంఘమిత్రలు పాల్గొన్నారు.

## ఉత్తమమార్కులు సాధించిన చక్రవర్ధన్‌కు ప్రతిభ అవార్డు



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 09:**
శ్రీకాళహస్తి పట్టణం సెయింట్ జెవీయఆర్ స్కూల్ విద్యార్థికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిభ అవార్డు కే చక్రవర్ధన్ పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 548 మార్కులు సాధించడం జరిగింది. ఈ సంద ర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తిరుపతి జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో ప్రతిభ అవార్డు తీసుకోవడం జరిగింది. విద్యార్థికి ఘనంగా సన్మానించి బాగా పై చదువులు చదవాలని కోరారు. విద్యార్థి చక్రవర్ధన్ కు 20 వేలు రూపాయలు నగదు. మెడల్ తో గౌరవించారు.

## పుస్తక సేకరణ ఉద్యమంలా సాగాలి డా.యం. ఉమేష్ రావు



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 09:**
శ్రీకాళహస్తి జ్ఞానసముపార్జన కోసం అందు బాటులో ఉన్నపుస్తకాలతో పాటుగా అత్యున్నత ప్రమాణాలు కలిగిన వ్యాసాలు, గ్రంధాలు చదివేందుకు సమాజంలోని ప్రతీ ఒక్కరూ పుస్తక సేకరణ ఉద్యమంలా చేయాలని తెలుగుదేశంపార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యద ర్శి డా. యం.ఉమేష్ రావు పిలుపునిచ్చారు. బొజ్జలవెంకట సుధీర్ రెడ్డి సతీమణి రిషితా రెడ్డి జన్మదినాన్ని పురస్కరించు కొని ఉమేష్ ఊరందూరు గ్రామంలో గల వారి స్వగృహంలో కలిసి ఇంగ్లీషు – తెలుగు – ఇంగ్లీషు నిఘంటువులను ఆమెకు అందజేసి శుభాకాంక్షలు తెలియజే శారు. పుస్తక పఠనం చేయడం ప్రతీ ఒక్కరూ తమ రోజువారీ జీవితంలో ఖచ్చితంగా పాటిం చడం ద్వారా తమ మేధో శక్తిని ఎప్పటికప్పుడు కొత్త సమాచారంతో ఆలోచనలలో క్రియాశీలత పెంచుకోవచ్చని రిషితా రెడ్డి సూచించారు. ప్రజా సేవే పరమావధిగా భావించే తన మెట్టినింటి వారి ఆశయాలను సాధించడంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి క్రియాశీలక పాత్రను పోషిస్తున్నదని ఉమేష్ కొనియా డారు. ఈ కార్యక్రమంలో వన్నియకుల క్షత్రియ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, తెలుగుదేశంపార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం. ఉమేష్‌రావు, సీనియర్ నాయకులుపేట బాలాజీరెడ్డి, బిసి విభాగం శ్రీకాళహస్తి నియోజక వర్గప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, తిరుపతి పార్లమెంటు నాయకులు బీమాల భాస్కర్, మణి, యం.యస్.రెడ్డి, కోట చంద్రశేఖర్, మణి కంఠ, కృష్ణమూర్తి, నారాయణ, భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## యోగా ఆంధ్ర అవగాహనా ర్యాలీ కార్యక్రమం



**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 09:**
వెదురుకుప్పం మండల కేంద్రంలో ఎంపీడీఓ పురుషోత్తం ఆధ్వర్యంలో యోగాంధ్ర మండల స్థాయి భారీ అవగాహనా ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బాబు, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, మండల విద్యాశాఖాధికారి, మండల వ్యవ సాయ అధికారి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, ఏపిఎం,ఏ పిఓ మరియు అందరు మండల స్థాయి అధికా రులు, ప్రజాప్రతినిధులు, వెలుగు సంఘాల వారు, వైద్య విభాగం వారు, ఐసిడిఎస్, ఎంజిఎన్ ఆర్ఇజిఎస్, వైద్య విభాగ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, కళాశా ల విద్యార్థులు, పౌరులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ అవార్డు అందుకున్నభవన విద్యాలయ విద్యార్థిని

**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 09:**



అన్నమయ్య జిల్లా పీలేరు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన ప్రతిభఅవార్డుల్లో శ్రీ భువన విద్యాలయం విద్యార్థిని హాసి ని ఎంపికకావడం అభినంద నీయమని శ్రీ భువన విద్యాలయ కరస్పాండెంట్ ఉమా రమాదేవి తెలిపారు. ఈ ప్రతిభ అవార్డు మాకు ఎంతో గర్వకారణమని, ఈ అవార్డు రావడానికి కృషిచేసిన ఉపా ధ్యాయులు వారి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

# రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించిన వీకోట మండల ఆనిముత్యాలు.

## విద్యార్థులను సన్మానించిన మండల టిడిపి అధ్యక్షులు ఏఎం రంగనాథ్.

**వీ.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 09:**
వి.కోట మండలంలోని. శ్రీ వివేకానంద జూనియర్ కాలేజ్ చిత్తూరులో చదువుతున్న విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో. స్టేట్ రెండో ర్యాంకు కుంబర్లపల్లి పంచాయతీకి చెందిన బాలాజీ 470 మార్కులకు 466 మార్కులు సాధించారు, పెద్ద బర్నపల్లి కి చెందిన మేఘన 470 మార్కులకు 464 మార్కులు సాధిం చారు. కొంగటం గ్రామానికి చెందిన కిరణ్ 470 మార్కులకు 452మార్కులు, బెల్లకుంట గ్రామానికి చెందిన పూర్నేశ్వర్ .470 మార్కులకు 452 మార్కులు, వీకోటకి చెందిన శైలు 470 మార్కులకు 448మార్కులు సాధించారు. నియోజకవర్గ ఫస్ట్ ర్యాంకు సాధించిన పలువురు విద్యార్థులను ఏం రంగ నాథ్ ఘనంగా సత్కరిచ్చినారు. రంగనాథ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో మంచిర్యాంకులు సాధించిన విద్యార్థులకు కృతజ్ఞత లు తెలియజేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపించి. గతంలో ఎన్నడు లేని విధగా ప్రతి నియోజకవర్గంలో ఒక కళాశాలను ఏర్పాటు చేసి, పిల్లల భవిష్యతే తన భవిష్యత్తుగా ఆలోచించేవ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. అలాగే ఈ నెల12వ తేదీ తల్లికి వందనం కార్యక్ర మంకూడా ఉంటుందని ఇంట్లో ఎంత మంది విద్యార్థులు ఉన్నా అంతమంది విద్యార్థులకు తల్లికి వందనం వస్తుంది అన్నారు.ఇక మంచి చదువులు. తల్లి తండ్రులకు మంచి పేరు తేవాలని.రైతు కుటుంబంలో పుట్టిన మీకు.మీ కాళ్ళ పై మీరు నిలబడే స్థాయికి ఎదగాలని చదు వుకుంటే మీరే నలుగురు కు ఆదర్శంగా ఉంటారని, విద్యార్థులతగు సూచనలు ఇచ్చినారు. అనంతరం టాప్ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు సన్మా నించి. అనంతరం తల్లిదండ్రులునుకూడా సన్మానించి అభినం దించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి. ఈశ్వర్ గౌడు,మాజీ ప్రధాన కార్యదర్శి సోమ శేఖర్, యూత్ అధ్య క్షులు ధీరజ్, కేఆర్ఎన్ రఘు శబరీష్, రెడ్డి.గౌస్ పీర్, విశ్వ నాథ్, నారాయ ణస్వామి, హరినాథ్ రెడ్డి, పాల వెంకటరమప్ప తదితరులు పాల్గొన్నారు.





### కలెక్టర్, ఎమ్మెల్యే చేతుల మీదుగా

# షైనింగ్ స్టార్ అవార్డ్స్ 2025



**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 09:**
చిత్తూరు నగరంలో జరిగిన"షైనింగ్ స్టార్స్ అవార్డ్స్-2025"ప్రధానోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ సుమిత్ కుమార్, ప్రభుత్వవిప్, గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామ స్, చేతుల మీదుగా అవార్డ్స్ అందుకుంటున్న వెదురుకుప్పం మండలం కు చెందిన ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులు. ఈ కార్యక్రమంలో వెదురుకుప్పం మండలం అధ్య క్షుడు లోకనాథ్ రెడ్డి,నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుల గురుసాల కిషన్ చంద్, నియోజ కవర్గ మీడియా కోఆర్డినేటర్ కుప్పయ్య, బూత్ కన్వీనర్ షణ్ముఖ రెడ్డి, యువ నాయకులు రాజా జీ. తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నలకు వెన్నుదన్నుగా కూటమి ప్రభుత్వం



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 09:**
రైతన్నలకు వెన్నుదన్నుగా కూటమి ప్రభుత్వం ఉందని తెలుగుదేశంపార్టీ సీని యర్ నాయకుడు పూల చంద్రమౌళి అన్నారు. సోమవారం మండలంలోని పంచాయతీ కేంద్రం పెద్ద కొండా మరి వద్ద గల రైతు సేవ కేంద్రం ముందు రైతులకు విత్తనపు వేరుశెనక్కాయలు అందించారు. ఈ సందర్భంగా పూల చంద్రమౌళి ప్రసంగిస్తూ వ్యవసాయాన్ని లాభసాటిగా చేసేందుకు కూటమి ప్రభుత్వంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు అనేక పథకాలు రూపొందించి అమలు చేస్తున్నారనిఅన్నారు. రైతు లందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కుమార్ రెడ్డి, సుభాను, కేశవరెడ్డి, గురు, తెలుగుదేశం పార్టీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్ చైర్మన్ కు గుత్తేదారుల అభినందనలు.



**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 09:**
అన్నమయ్య జిల్లా పీలేరుమార్కెట్ కమిటీ పదవీబాధ్యతలు చేపట్టిన రాష్ట్ర బీసీ కార్యదర్శి పురం రామ్మూర్తికు పట్టణంలోని గుత్తేదారులు శుభాకాంక్షలు తెలిపారు. మార్కెట్ యార్డ్ ఆవరణలో చైర్మన్‌ను కలిసిశాలువాలు, పూలమాలతో అభినందించారు. చైర్మన్ పురం రామ్మూర్తి మాట్లా డుతూ గతంలో ఆవులసంత పీలేరు మార్కెట్ యార్డ్ ఆవరణలో రైతులు వ్యాపారస్తుల కు అను కూలంగా జరిగేదని ఎక్కడెక్కడ నుంచో రైతులు వచ్చే వారని అన్నారు.ప్రతిఆదివారం గొర్రెల సంతలాగా వారంలో ఒకరోజు రైతులను సంప్రదించి ఆవుల సంత కూడా పునః ప్రారంభిస్తామ ని ఆయన తెలిపారు. ప్రతి ఆదివారం మధ్యాహ్నంవరకు గొర్రెలసంత జరుగుతుందని, మధ్యా హ్నం నుండి సాయంత్రం వరకు ఆవులసంత జరిగేదనిదాంతో రైతు లువ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అలా కాకుండా ఆదివారం గొర్రెల సంత సాయంత్రంవరకు జరప డంతో పాటు వారంలో ఒకరోజు రైతులకు అను కూలంగా ఆవులసంత కూడా జరపడాని కి రైతులకు అనుకూలంగా నిర్ణయంతీసు కుంటామని ఆయన అన్నారు.

## వైయస్ షర్మిల రెడ్డి ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీనాయకులు



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 09:**
శ్రీకాళహస్తి కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి పార్టీవర్గాల్లో పునరుత్తే జాన్ని నింపడానికి రాష్ట్ర పర్యటనలో భాగంగా చిత్తూరుజిల్లా పర్యటననిమిత్తం తిరుపతి ఎయిర్పోర్ట్‌కు విచ్చేసిన ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలరెడ్డి. ఘనస్వాగతం పలి కిన తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసీసీ అధ్యక్షులు బాలగురవంబాబు శ్రీకాళహస్తి నియోజ కవ ర్గం సమన్వయకర్త తలపా దామోదరంరెడ్డి. ఈ కార్యక్రమంలో తమటం వెంకట నరసింహులు, చిట్టిబాబు, లోకేష్‌రెడ్డి, కళిందర్, శబరి, కరీముల్లా, సురేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గిట్టుబాటుధర లేకుండా వెలవెలబోతున్న టమోటా రైతులు

**గంగవరం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 09:**



పలమనేరు నియోజకవర్గం గంగవరం మండ లంవద్ద రోడ్డుపై పారవేసిన టమోటాలు గిట్టు బాటుధర రాకపోవడంతో కనీసం కోసేవారి కూలీ డబ్బులు కూడా రాకపోవడంతో మార్కె ట్కు సైతం తీసుకు వెళ్లే బాడుగ ఖర్చుకూడా రావడం లేదంటూ పలువురు టమోటా రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

# రెండు నెలల్లో సేవలన్నీ వాట్సప్‌లో

-మొదటిపేజీ తరువాయి

దీపం-2 కింద ఏడాదికి మూడు సిలిండర్లు ఇస్తాం. 21 దేవాలయాల్లో అన్న ప్రసాదం ఏర్పాటు చేశాం. సంక్షేమం, అభివృద్ధిని సమతూకం చేసుకుంటూ ముందుకెళ్తున్నాం. విధ్వంసం నుంచి అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని ప్రజలకు హామీ ఇచ్చాం. పీ-4 కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్తాం. అభివృద్ధి అనేది అన్ని ప్రాంతాల్లో సమాంతరంగా జరగాలి. తలసరి ఆదాయంలో విశాఖ ముందుంటే.. శ్రీకాకుళం వెనకబడింది. తలసరి ఆదాయాన్ని ఏటా బెంచ్‌మార్క్ కింద సమీక్ష చేస్తాం. 2027 నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. ప్రాజెక్టు సకాలంలో పూర్తి కాకపోవడం వల్ల డయాఫ్రం వాల్ ఖర్చు రెండున్నర రెట్లు పెరిగింది. అమరావతి సెల్ఫ్ ఫైనాన్సింగ్ ప్రాజెక్టు. విశాఖను ముంబయిలా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నాం. విశాఖ నగరానికి అనేక పరిశ్రమలు, ఐటీ సంస్థలు వస్తున్నాయి. విశాఖ రైల్వే జోన్ పనులు ప్రారంభం అవుతున్నాయి. పోలవరం-బనకచర్ల అనుసంధానం చేస్తాం. తిరుపతిని కూడా అనేక విధాలుగా అభివృద్ధి చేస్తాం. ప్రాజెక్టులు త్వరగా పూర్తయ్యేలా కూటమి నేతలు ప్రయత్నించాలి. క్షేత్ర స్థాయిలో చూస్తేనే ప్రాజెక్టు పరిస్థితి ఏంటో తెలుస్తుంది" అని చంద్రబాబు అన్నారు.



ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజకవర్గాల స్వర్ణాంధ్ర కార్యాలయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ప్రపంచంలో యువత ఎక్కువగా ఉన్న దేశం ఇండియా అని అన్నారు. బ్రాండింగ్ అనేది ఇప్పుడు చాలా ముఖ్యమని తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో స్వచ్ఛాంధ్రను అమలు చేస్తున్నామని తెలిపారు. డీప్ టెక్‌తో టెక్నలజీ బాగా పెరిగిందన్నారు. వాట్సప్ గవర్నెన్స్‌తో ఆన్‌లైన్ సేవలు అందుతున్నాయని తెలిపారు.

రెండు నెలల్లో అన్ని సర్వీస్‌లు వాట్సప్‌లో ఉంటాయని వెల్లడించారు. రాబోయే రోజుల్లో డేటా నాలెడ్జి, టూల్స్ అన్ని రెడీగా ఉంటాయని అన్నారు. టెక్నాలజీ అనేదీ ఫ్యాషన్ కాదు.. గేమ్ ఛేంజర్ అని తెలిపారు. పేదరికం లేని ఏపీని తయారు చేస్తామని.. అందుకే పీ4 కార్యక్రమం తీసుకువచ్చామని అన్నారు. ఆదాయం పెరగాలని ఆరోగ్యం, ఆనందం ఉండాలని ఆకాంక్షించారు. 26 జిల్లాల్లో యాక్షన్ ప్లాన్ విజన్ డాక్యుమెంట్ తయారైనట్లు తెలిపారు. 26 జిల్లాల్లో రోడ్ మ్యాప్ మండలాల వారీగా కూడా యాక్షన్ ప్లాన్ సిద్ధమైనట్లు చెప్పారు. కొన్ని నియోజకవర్గాల్లో పరిస్థితి ఒక్కోలా ఉంటుందన్నారు. కొన్ని నియోజకవర్గాల్లో వ్యవసాయం తక్కువ, ఉద్యానవన పంటలు ఎక్కువ ఉంటాయన్నారు. మరొకొన్ని జిల్లాల్లో ఆక్వా, డైరీ ఇలా అందుబాటులో ఉన్న వాటిని ఉపయోగించుకోవాలని తెలిపారు. పరిశ్రమల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రతీ నియోజకవర్గంలో అనుకూలమైన సర్వీస్ సెక్టార్‌కు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. హాస్పిటల్, టూరిజం ఇలా అన్ని రంగాలపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. మరోవైపు జాతీయ రహదారులు, రాష్ట్రంలో రోడ్లపై సీఎం చంద్రబాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రాష్ట్రంలో శరవేగంగా రహదారుల నిర్మాణం జరగాలన్నారు. జూలై నెలాఖరుకు ఆటంకాలు తొలిగించాలని అధికారులకు సూచించారు. ఈ ఏడాది 1,040 కి.మీ జాతీయ రహదారుల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న, త్వరలో నిర్మించ తలపెట్టిన అన్ని రాష్ట్ర, జాతీయ రహదారుల ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ, అటవీ, వన్యప్రాణి క్లియరెన్స్ సమస్యలు జూలై నెలాఖరుకు పరిష్కరించాలన్నారు. ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా రాష్ట్రంలో రహదారుల నిర్మాణం వేగవంతంగా జరిగేలా చూడాలని ఆదేశించారు. వివిధ రహదారి ప్రాజెక్టుల పురోగతిని ఈ సందర్భంగా సీఎం పరిశీలించారు.

నిర్ణీత కాలవ్యవధికి మించి ఆలస్యమైన ప్రాజెక్టుల కాంట్రాక్ట్ సంస్థలపై సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇకపై ఏ రహదారి నిర్మాణమూ ఆలస్యం కాకూడదని స్పష్టం చేశారు. ఎన్‌హెచ్‌ఏఐ, ఎంఓఆర్టీహెచ్ కింద రూ.11,325 కోట్లతో 770 కి.మీ రహదారులు గత ఆర్థిక సంవత్సరంలో నిర్మాణం పూర్తి చేసినట్లు ముఖ్యమంత్రికి అధికారులు తెలిపారు. రూ.20,067 కోట్ల విలువైన 1,040 కి.మీ. రహదారి పనులు పూర్తి కావాలని సూచించారు. 1,307 కి.మీ పొడవైన అత్యంత రద్దీ కలిగిన 18 రహదారుల డీపీఆర్ రూపొందించాలని సమావేశంలో నిర్ణయించారు. మిగిలిన 8,893 కి.మీ.పొడవైన 242 రహదారుల ఫ్రీ విజబిలిటీ అధ్యయనాన్ని రెండు విడతల్లో చేపట్టాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. సీఎం సూచనల మేరకు అదనంగా యలమంచిలి - గాజువాక, గాజులమండ్యం - శ్రీసిటీ రహదారుల్ని కూడా పీపీపీ విధానంలో అభివృద్ధి జరుగనుంది.

# కాళేశ్వరం కమిషన్‌కు ఆన్సర్లే కాదు, ఆధారాలు ఇచ్చా

**హైదరాబాద్ :** ఉమ్మిడి హెట్టి నుండి మేడిగడ్డకు బ్యారేజ్ మార్చడం దగ్గరి నుంచి కమిషన్ అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పాను, ఆధారాలతో సమాధానాలను కాళేశ్వరం కమిషన్ చైర్మన్‌కు అందించానని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. కమిషన్ విచారణకు హాజరై రాజకీయాలు మాట్లాడటం సరికాదని, రాజకీయాలు ఏమైనా ఉంటే రేపు మాట్లాడుతామన్నారు. అదే సమయంలో అన్ని నిజాలే చెప్పానని విచారణలో అడిగిన ప్రశ్నలు, సమాధానాలను హరీష్ రావు బి ఆర్ కె భవన్ మీడియా పాయింట్ వద్ద వివరించారు. కాళేశ్వరంపై దుష్ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టుకు అనుబంధ ప్రాజెక్టులు చేపట్టిన విషయాన్ని, సీఎం రేవంత్ రెడ్డి చేసిన గంధమల్ల ప్రాజెక్టు శంకుస్థాపన గురించి సైతం ప్రస్తావించారు.

1. తమ్మిడి హెట్టి నుండి మేడిగడ్డకు బ్యారేజ్ ను ఎందుకు మార్చారు అనేదానిపై చాలాసేపు డిస్కషన్.

దానికి నేను కొత్తగా ఏర్పడిన తెలంగాణ ప్రభుత్వం తమ్మిడి హట్టి దగ్గరే ప్రాజెక్టు కట్టడానికి అన్ని రకాల ప్రయత్నం చేసాము. ఇరిగేషన్ మంత్రిగా రివ్యూ చేసినప్పుడు ప్రాణాహిత ప్రాజెక్టు 7 ప్యాకేజీలు 27 భాగాలుగా టెండర్లను పిలిచింది గత కాంగ్రెస్ ప్రభుత్వం. తల పనులు స్టార్ట్ చేయకుండా తోక పనులను కాంగ్రెస్ ప్రభుత్వం తవ్వింది. మహారాష్ట్ర కాంగ్రెస్ ఇరిగేషన్ మంత్రి హసన్ ముష్రఫ్ ని తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటైన నెలకే వెళ్లి కలిసింది. తమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణానికి అనుమతి ఇవ్వండని అప్పటి మహారాష్ట్ర కాంగ్రెస్ మంత్రి హసన్ ముష్రఫ్ ను కోరాం. ఇరిగేషన్ మంత్రిగా ఉన్నటువంటి హసన్ ముష్రఫ్.. చాలా రోజులుగా ముంపు గ్రామాల ప్రజలు మా ప్రభుత్వంపై నిరసన కార్యక్రమాలు చేస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లో మేము ప్రాజెక్టు 152 మీటర్ల ఎత్తులో నిర్మాణానికి ఒప్పుకోమని తేల్చి చెప్పారు. ఇదే విషయాన్ని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి చౌహాన్ అప్పటి ఉమ్మడి ఏపీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డికి ఈ ప్రాజెక్టు 152 మీటర్ల ఎత్తులో నిర్మించడానికి ఒప్పుకోమని తేల్చి చెప్పారని చెప్పినట్లు గుర్తుచేశారు. ఈ విషయాన్ని కూడా కమిషన్ దృష్టికి తీసుకు వెళ్ళాము. మహారాష్ట్ర, తెలంగాణ మధ్య తమ్మిడి హట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణానికి ఐదారు మీటింగ్లు జరిగాయి. మహారాష్ట్రలో కాంగ్రెస్ ప్రభుత్వం పోయి బీజేపీ ప్రభుత్వం వచ్చినాక నీటిపారుదల మంత్రిని కలిసి మళ్లీ తమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణానికి సహకరించాలని, తెలంగాణకు నీటి అవసరం ఉందని కోరడం జరిగింది. స్వయంగా కేసీఆర్ మహారాష్ట్ర వచ్చి అప్పటి గవర్నర్ విద్యాసాగర్ సమక్షంలో బిజెపి ముఖ్యమంత్రి ఫడ్నవీస్ ని కలిశారు. అనేక విధాలుగా మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ ని కెసిఆర్ విజ్ఞప్తి చేశారు. ఏడేండ్లు మాకంటే ముందు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బిజెపి పార్టీ తరఫున ఈ ప్రాజెక్టు నిర్మాణానికి వ్యతిరేకిస్తూ అనేక పోరాటాలు చేసింది తానేనని ఇప్పుడు ఆ ప్రాజెక్టుకు పర్మిషన్ ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వలేమని పడ్నవీస్ తేల్చి చెప్పారు. కేంద్రంలో కాంగ్రెస్, మహారాష్ట్రలో కాంగ్రెస్, ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ 7 సంవత్సరాలు అధికారంలో ఉంటే ఒక్క అనుమతి కూడా సాధించలేదు. ఒక్క అంతర్రాష్ట్ర ఒప్పందం చేసుకోలేదు. ఒక గుంట భూమిని కూడా సేకరించలేదు. తమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. తెలంగాణ ప్రాంతం నుంచి మంత్రులుగా ఉన్న కోమటిరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి పట్టించుకోలేదు. సెంట్రల్ వాటర్ కమిషన్ తమ్మిడి హట్టి వద్ద నీటి లభ్యత లేదు అని ప్రాజెక్టు నిర్మాణానికి ప్రత్యామ్నాయం చూసుకోవాలని లేఖ రాసింది. అదేవిధంగా అచిఅ తమ్మిడిహట్టి ప్రాజెక్టులో ప్రతిపాదించిన రిజర్వాయర్ల సామర్థ్యం కూడా సరిపోదని సామర్థ్యానికి సరిపోయే రిజర్వాయర్లను పెంచుకోవాలని ఉత్తరం రాసింది. ఈ క్రమంలోనే కేంద్ర ప్రభుత్వ సంస్థ వ్యాప్కోస్ ని బ్యారేజ్ నిర్మాణ స్థల ఎంపిక చేయాలని కేసీఆర్ కోరారు.కేంద్ర సంస్థ వాప్కోస్ లాడార్ సర్వే చేసి, ఎగ్జామిన్ చేసి మేడిగడ్డ వద్ద నీటి లభ్యత ఉంది అక్కడ ప్రాజెక్టు నిర్మాణం చేసుకోవచ్చని తెలిపింది. వాప్కోస్, సెంట్రల్ వాటర్ కమిషన్, ఇంజనీర్ల సూచన మేరకు మేడిగడ్డ వద్ద ప్రాజెక్ట్ నిర్మాణం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడేండ్లుగా పొరుగు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించలేదు. అదేవిధంగా మహారాష్ట్రలో ముంపుకు గురవుతున్న చోట చాప్రాల్ వైల్డ్ లైఫ్ ఉంది. వైల్డ్ లైఫ్ అనుమతులు లభించాలంటే కనీసం 10 సంవత్సరాలు సుప్రీంకోర్టులో కొట్లాడాల్సి వస్తుంది. నీళ్లు లేనిచోట కాంగ్రెస్ ప్రాజెక్ట్ ప్రతిపాదిస్తే నీళ్లు ఉన్నచోట ప్రాజెక్టును బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిపాదించడం జరిగింది. అన్ని రకాల ఆధారాలు మహారాష్ట్ర ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి రాసిన ఉత్తరాలు, జీవోలు అన్నీ కమిషన్కు సమర్పించాం.

2. కాళేశ్వరం కార్పొరేషన్ కి అనుమతి ఉందా

కాళేశ్వరం కమిషన్కు స్పష్టంగా అనుమతి ఉన్న విషయాన్ని అన్ని ఆధారాలతో సమర్పించడం జరిగింది.

3. అన్నారం, సుందిళ్ల బ్యారేజీ లోకేషన్ మార్పుల గురించి అడిగారు.

అది పూర్తిగా టెక్నికల్ నిర్ణయం. ఇంజనీర్ల డీటెయిల్ సర్వే ఆధారంగా బ్యారేజ్ లోకేషన్ మారింది. ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ వాళ్ళు తీసుకునే నిర్ణయమని చెప్పాను.

దేశంలో ఇలా అనేక ప్రాజెక్టుల నిర్మాణ విషయంలో జరుగుతుంది వాటికి సంబంధించిన ఆధారాలు కూడా కమిషన్ కి సమర్పించడం జరిగింది.

4. ఈ ప్రాజెక్టులో రిజర్వాయర్లకు కెపాసిటీ ఎంత..

141 టీఎంసీల సామర్థ్యంతో రిజర్వాయర్ నిర్మించామని చెప్పడం జరిగింది.

కాళేశ్వరంపై పిచ్చికూతలు కూస్తూ కూలేశ్వరం అని మాట్లాడుతున్నారు

కాళేశ్వరంలో 100 భాగాలు ఉన్నాయి. అన్ని ఇంటెక్ట్ ఉన్నాయి

కాలేశ్వరం ప్రాజెక్టులో...

3 బ్యారేజీలు

15 రిజర్వాయర్లు

19 సబ్ స్టేషన్లు

21 పంప్ హౌజులు

203 కిలోమీటర్ల సొరంగాలు

1531 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్స్

98 కిలోమీటర్ల ప్రెజర్ మెయిన్స్

141 టిఎంసీల స్టోరేజ్ కెపాసిటీ

530 మీటర్ల ఎత్తుకు లిఫ్ట్

240 టిఎంసీల నీటి వినియోగం... పూర్తిగా ఇవన్నీ ఇంటాక్ట్ ఉన్నాయి..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గంధమల్ల ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టుకు నీళ్లు మల్లన్న సాగర్ నుంచి పోతాయి. మల్లన్న సాగర్ కాళేశ్వరం ప్రాజెక్టులో భాగం. హైదరాబాద్ మూసీ సుందరీకరణకు మల్లన్న సాగర్ నుంచి నీళ్లు తరలిస్తామంటున్నారు. ఆ మల్లన్న సాగర్ కాళేశ్వరంలో అంతర్భాగం. అదేవిధంగా హైదరాబాద్ కు తాగునీటిని మల్లన్న సాగర్ నుంచి ఇస్తామంటున్నారు అది కాళేశ్వరంలో భాగం కాదా. మల్లన్న సాగర్ పై ఆధారపడ్డ గంధమల్లకు టెండర్లు పిలిచి శంకుస్థాపన చేస్తారు. మరో పక్క కాళేశ్వరం కూలింది అని దుష్ప్రచారం చేస్తారు. కాళేశ్వరం ఎప్పటికైనా తెలంగాణకు జీవధార. ఈ విషయం తెలంగాణ ప్రజలకు అర్థమైంది. కాళేశ్వరం కమిషన్ ముందు ఏదీ నోటి మాటగా చెప్పలేదు. అన్నీ సాక్ష్యాధారాలతో సహా సమర్పించాం. క్యాబినెట్ నిర్ణయాలు, వాప్కోస్ రిపోర్టులు, సీడబ్ల్యూసీ లేఖలు అన్నీ సమర్పించినట్లు హరీష్ రావు మీడియాకు తెలిపారు.

# టీడీపీలో కోవర్టుల కలకలం

-మొదటిపేజీ తరువాయి

మంది చేరుతున్నారని అనుమానిస్తున్నారు. చంద్రబాబు నేరుగా హెచ్చరించినా కోవర్టుల చేరికలు ఆగకపోవడంతో అధికారికంగా సమాచారం పంపినట్లుగా చెబుతున్నారు. ఇక ముందు నుంచి ఎవరూ టీడీపీలో చేరాలన్నా పార్టీ హైకమాండ్ నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. వచ్చే ఏడాది స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. ఆ ఎన్నికల్లో అవకాశాల కోసం చాలా మంది ఇతర పార్టీల నేతలు టీడీపీలోకి వస్తున్నారు. మాచర్లలో జరిగిన టీడీపీ నేతల జంట హత్యల వెనుక ఇలా అవకాశాల కోసం వచ్చిన వారే ఉన్నారని.. వారు తమ అవకాశాలను మెరుగుపర్చుకోవడానికి టీడీపీలో ఉన్న వారిని హత్య చేసినట్లుగా పోలీసులు గుర్తించారు. వారు అంతకు ముందు వైసీపీలో ఉండేవారు. ఈ సమస్యలన్నింటికీ పరిష్కారం.. చేరికలు ఆపేయడమేనని నర్ణయానికి వచ్చారు.

**ఒకటి, రెండు సార్లు ఆలోచించుకోవాలి**

టిడిపిలో చేరాలనుకునే వారికి షరతులు వర్తిస్తాయి అంటోంది ఆ పార్టీ హై కమాండ్. చేరికల విషయంలో స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.' టిడిపి అధినేత చంద్రబాబు ఆదేశానుసారం ఇతర పార్టీ నాయకులను టిడిపిలోకి జాయిన్ చేసుకునే ముందు తప్పనిసరిగా వారి గురించి కేంద్ర కార్యాలయానికి తెలియజేయాలి. వారి గురించి పూర్తిగా కేంద్ర కార్యాలయం విచారణ చేసిన తర్వాత పార్టీ అనుమతితో వారిని ఆహ్వానించాల్సి ఉంటుంది. ఈ విషయాన్ని తెలుగుదేశం పార్టీలో వివిధ హోదాల్లో ఉన్నటువంటి నాయకులు అందరూ గమనించగలరు' అంటూ మంగళగిరి కేంద్ర కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఇటీవల తెలుగుదేశం పార్టీలో జరిగిన పరిణామాల దృష్ట్యా హై కమాండ్ ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోందిగత మాదిరిగా పార్టీలో చేరాలనుకునే వారికి చేర్చుకుంటామంటే కుదరదు. కచ్చితంగా కేంద్ర కార్యాలయానికి సమాచారం ఇవ్వాల్సి ఉంటుంది. అక్కడ నుంచి అనుమతి వచ్చిన తర్వాతే టిడిపిలో చేరికలు ఉంటాయని స్పష్టత ఇచ్చారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు పెద్ద ఎత్తున టిడిపిలో చేరారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నేతలు అధికార పార్టీలోకి వచ్చారు. అయితే వీరిలో కొందరు కోవర్టులు ఉన్నారని సీఎం చంద్రబాబు స్వయంగా కడప మహానాడు వేదికగా కామెంట్ చేశారు. పార్టీ కోసం కష్టపడిన వారికి గుర్తింపు ఇస్తామన్నారు. కొవ్వొత్తులను పార్టీలోకి పంపాలనుకుంటే ఆటలు సాగవని.. వలస పక్షులు వస్తాయి.. పోతాయి అంటూ కామెంట్స్ చేశారు. కొవ్వొత్తుల విషయంలో జాగ్రత్తగా ఉండాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరిన వారితో ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నాయి. మొదటినుంచి జండా మోసిన వారిని కాదని కొత్తగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి ప్రాధాన్యమిస్తున్నారని హై కమాండ్‌కు ఫిర్యాదులు వెల్లువెత్తుతాయి. ఈ పరిస్థితుల్లోనే హై కమాండ్ ఈ ప్రత్యేక ప్రకటన

## ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు నీచుడు



**ఇంటర్నెట్ డెస్క్:** మాజీ ఐపీఎస్, మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్‌రావు .. నీచుడు, అతను మామూలోడు కాదు, ఎంతో మంది ఉసురుపోసుకున్నాడు అని కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు గుప్పించారు. పథకం ప్రకారమే ప్రభాకర్ రావు లొంగిపోయి సిట్ విచారణకు హాజరయ్యాడన్నారు. అమెరికాలోనే ప్రభాకర్ రావుకు కేసీఆర్ కుటుంబంతో కౌన్సిలింగ్ తంతు పూర్తయ్యిందని బండి వ్యాఖ్యానించారు. మాలాంటి అనేక మంది కార్యకర్తల ఉసురుపోసుకున్న వ్యక్తి ప్రభాకర రావు అని బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సిట్ విచారణలో మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను బహిరంగ పర్చాలని బండి సంజయ్ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 'ఎందుకంటే సీఎం రేవంత్ రెడ్డిపైనే కాదు...నాతోపాటు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నేతలు, జడ్జీల ఫోన్లను కూడా ప్రభాకర్ రావు ట్యాప్ చేసిన ఘనడు. ప్రభాకర్ రావు వల్ల అనేక మంది జీవితాలు నాశనమైనయ్. ఎన్నో కుటుంబాలు రోడ్డునపడ్డాయ్. భార్యాభర్తలు మాట్లాడుకున్న సంభాషణలను కూడా ట్యాప్ చేసిన నీచుడు.. ఆయన వల్ల భార్యాభర్తలు ఫోన్లో మాట్లాడుకోలేని దుస్థితిని కల్పించారు'. అని బండి సంజయ్ చెప్పారు. ఎవరి ఆదేశం మేరకు ఫోన్ ట్యాపింగ్ చేశారో ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్న బండి సంజయ్.. ఫోన్ ట్యాపింగ్ చేశాక వాటిని ఏం చేశారు? ట్యాపింగ్ ఆడియోలను ఎవరికి పంపారు.. ఆ ఆడియోలను అడ్డుపెట్టుకుని ఎవరెవరిని బెదిరించారు? అన్నవి బహిర్గతం కావాలని బండి సంజయ్ అన్నారు. కోర్టు నిబంధనలకు లోబడే ప్రభాకర్ రావుపై కఠిన చర్యలు తీసుకోవాలని.. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతోందని..18 నెలల పాలనలో ఏ ఒక్క అవినీతి కేసులో కూడా విచారణ ముందుకు సాగలేదని బండి విమర్శించారు. ఇకనైనా కోర్టులో గట్టిగా వాదనలు విన్పించాలని, ప్రభాకర్ రావు సహా ఆయన వెనుకున్న సూత్రధారులను దోషులుగా తేల్చాల్సిందేనని బండి సంజయ్ అభిప్రాయపడ్డారు. ఇలా ఉండగా, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధుల ఫోన్లు టాప్ చేసినట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రణీత్ రావు వ్యవహారం అనేక మలుపులు తిరుగుతోంది. ఫోన్ ట్యాపింగ్‌లో ప్రణీత్‌కు అండగా ఉన్నారంటున్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు అమెరికా వెళ్లి చాలా కాలం అక్కడే ఉండిపోయారు. ఇప్పుడు హైదరాబాద్ వచ్చి ఇవాళ సిట్ విచారణకు హాజరయ్యారు. ప్రభాకర్‌రావు ఆదేశాల మేరకే తాను సమాచారాన్ని ధ్వంసం చేశానని ప్రణీత్‌రావు వెల్లడించిన సంగతి తెలిసిందే. కాగా, 2018 నుంచే తెలంగాణలో అక్రమ ట్యాపింగ్ దందా మొదలైనట్లు పోలీసులు గుర్తించారు. కాగా, మాజీ ఐపీఎస్, మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్‌రావు బంధువే ప్రణీత్ రావు. ప్రణీత్ కెరీర్‌లో అడుగడుగునా ప్రభాకర్ రావు అండగా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రభాకర్ రావు నల్గొండ ఎస్పీగా ఉన్నప్పుడే ప్రణీత్ ప్రొబేషన్ క్లియరెన్స్ అయ్యింది. అలాగే.. ప్రభాకర్ రావు ఎస్ఐబీ చీఫ్ కాగానే.. ప్రణీత్‌కు ఎస్ఐబీలో పోస్టింగ్ లభించింది. ఎస్ఐబీలో ఉన్న ఇతర ఇన్‌స్పెక్టర్లను కాదని ప్రణీత్‌ను వెనకేసుకొచ్చారని ప్రభాకర్‌పై ఆరోపణలు కూడా ఉన్నాయి. ఈ క్రమంలోనే నిబంధనలకు విరుద్ధంగా ప్రణీత్‌కు డీఎస్పీగా ప్రమోషన్ ఇప్పించారని కూడా విమర్శలు వచ్చాయి.

## ప్రజల ఆరోగ్యాలతో ఆడుకోవద్దు. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు కమిషనర్



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 09:** కుప్పం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస రావు కమిషనర్ ఆదేశాలతో కుప్పం పట్టణం లోని హెూటల్లు, బేకరీలు, చికెన్ సెంటర్లు మరియు జూస్ షాపులలో తనికీ చేసిన సానిటరీ ఇన్స్పెక్టర్ మరియు వారి సిబ్బంది. కుప్పంపట్టణంలోని పలుషాపులలో కల్తీ, నాణ్యతలోపించిన తినుబండారాలు విక్రయిస్తున్నారని, ఈ మధ్యకాలంలో సామాజిక మాధ్యమాలలో ప్రచారం జరుగుతున్నందున మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు తమసిబ్బందిని రెండు టీములోగా విబజించి ఆకస్మిక తనికీలు చేయమని ఆదేశాలు జారీ చేసారు. సోమవారం రోజు ఉదయం ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ల ఆధ్వర్యంలో పలు హెూటల్లు, బేకరీలు, చికెన్ సెంటర్లు, జూస్ షాపులలో ఆకస్మిక తనికీ చేసి గడువుముగిసినటు వంటి తినుబండారాలను సీజ్ చేస్తూ పై దుకాణ యజమానులకు ఇకనుండి గడువు ముగిసిన పదార్థాలు విక్రయించరాద ని,వంటకు వాడేటటువంటి నూనె ప్రతి రోజూ మార్చాలని, ప్లాస్టిక్ పై ఇడ్లీలు ఉడికించరాదని, అనుమతిలేని తినుబండారాలు, పానీయాలు అమ్మరాదని సూచించారు. ఈ విషయముపై మునిసిపల్ కమిషనరు పత్రికా ముఖంగా మాట్లాడుతూ దుకానదారులను ఉద్దేశించి పలుసూచనలు చేస్తూ ఎవరైనా ప్రజలకునాణ్యత లేని ఆహారాన్ని, తినుబండారాలను, నిలఉంచిన వాటిని విక్రయించినారని తెలిసినా బారీ జరిమానాలు విధిస్తూ వారి యొక్క లైసెన్సును క్యాన్సిల్ చేస్తూవారి పై క్రిమినల్ చర్యలు తీసుకోబడునని తెలియపరిచారు.

## ప్రతిభ అవార్డు తోబాధ్యత పెరిగింది

**పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 09:**




అన్నమయ్యజిల్లా పీలేరు ప్రభుత్వం విడుదల చేసిన ప్రతిభా అవార్డులు నలుగురికి రావడం మా కృషికి నిదర్శనమని వి.ఎస్.ఎన్ విద్యాసంస్థల అధినేత్రి వి మాధవి తెలిపారు. ఈ సందర్భంగా అవార్డు అందుకున్న వారిని అభినందించి దీనికి తోడ్పడిన విద్యార్థులు వారి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రపంచానికి దిక్సూచిగా నిలిచిన భారతీయ శాస్త్ర సంపద

## యోగా ద్వారా భారత దేశ ప్రతిష్ట విశ్వ వ్యాప్తం

## యోగాంధ్ర కార్యక్రమం లో ప్రజలు పాల్గొని విజయవంతం చేయండి







**చౌడేపల్లి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 09:**
భారత ప్రధాని నరేంద్ర మోడి ఆదేశాలు రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు రాష్ట్రంలో మే 21 నుండి జూన్ 21 వరకు యోగాంధ్ర కార్య క్రమం నిర్వహించడం జరుగుతున్న దని,ప్రజలు స్వచ్ఛం దంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఇన్చార్జి మంత్రి మరియు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాం ప్రసాద్ రెడ్డి పిలుపుని చ్చారు. సోమవారం చౌడేపల్లి మండలం బోయకొండ దేవస్థానం వద్ద యోగాంధ్ర కార్యక్ర మంలో భాగంగా యోగా అభ్యసన అవగాహన కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పి మణికంఠచందోలు తో కలసి జిల్లా ఇన్చార్జి మంత్రి మరియు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పాల్గొన్నారు. యోగాంధ్ర కార్యక్రమం జ్యోతి ప్రజ్వ లనతో కార్యక్రమాన్ని ప్రారంభం కాగా యోగా గురువు బాబుయోగా విశిష్టతను వివరి స్తూ వివిధ ఆసనాలను వేసే పద్ధతిని నేర్పుతూ ఆ ఆసనాల ప్రాముఖ్యతను సవివరంగా తెలియజేస్తున్నారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ మంత్రి మండి పల్లి రాంప్ర సాద్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ శాస్త్ర సంపద ప్రపంచానికి దిక్సూచిగా యోగాను అందించారన్నారు. భార తదేశం అందించిన యోగా నేడు విశ్వవ్యాపితం అయింద న్నారు. మే 21 ప్రారంభించిన ఈ కార్యక్రమం దిగ్విజయం గా కొనసాగు తున్నదన్నారు. భారతప్రధాని పిలుపు మేరకు రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమం చేపట్టిందని,ఈ కార్యక్రమం ముగింపు సందర్భంగా జూన్ 21న విశాఖ పట్నంలో ఆర్కె బీచ్ నుండి భీముని పట్నం వరకు 5 లక్షల తో యోగాంధ్ర కార్యక్రమం చేపట్టి గిన్నీస్ వరల్డ్ రికార్డ్ సృష్టించే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి చర్యలు చేపట్టారని తెలిపారు. అదే రోజు గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు 2 కోట్ల మంది కార్యక్రమంలో పాల్గొనేలా రాష్ట్ర ప్రభు త్వం కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం జరిగింద న్నారు. ప్రజలు స్వచ్ఛందంగా కార్యక్రమంలో పాల్గొనియోగా అభ్యసన పై అవగాహన పెంచుకో వాలన్నారు.జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మే 21 నుండి ఒక నెల రోజుల పాటు జిల్లాలో గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు యోగా అవగాహన కార్య క్రమాలు చేపట్టామన్నారు. యోగా చేయడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఒత్తిడిని జయించ గలుగు తార న్నారు. మానసిక ఒత్తిడి తగ్గితే ప్రజలు తమ దైనందిన జీవితాన్ని ఆరోగ్యంగా ఉత్సాహంగా గడపవచ్చ న్నారు. క్రమంగా యోగా చేస్తే బిపి,షుగర్ లాంటి వ్యాధుల ను కూడా అదుపులో ఉంచుకోవచ్చారు. జిల్లాలో 5 వేల మంది మాస్టర్ ట్రైనర్‌లను ఏర్పాటు చేసి యోగా అవగా హన కార్యక్రమం చేపట్టామని, గ్రామ స్థాయిలో ప్రతి సచివా లయపరిధిలో కనీసం 7 కార్యక్రమాలుచేపట్టేలా కార్యాచరణ రూపొందిం చామన్నారు. యోగాంధ్రకార్యక్రమ నిర్వహణకు సంబంధించి రాష్ట్రప్రభుత్వ ఉన్నతాధికారుల నుండి ఎప్పటి కప్పుడు సూచనలు, సలహాలు అందిస్తున్నారని, వీటిని అను సరించి కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళుతున్నామన్నా రు. జిల్లా ఎస్పి మణికంఠ చందోలు మాట్లాడుతూ ఆరోగ్య మే మహాభాగ్యం అన్న నానుడి పూర్వం నుండి ఉన్నదని, కానీ ప్రజలు ఆరోగ్యాన్ని విస్మరిస్తున్నారన్నారు. ప్రతి రోజు కనీసం అర్థగంట వ్యాయామం చేయడం ద్వారా చాలా రకాల జబ్బులు దరిచేరవన్నారు. యోగాంధ్ర కార్యక్రమం ద్వారా అర్థగంట పాటుచేసిన అభ్యసనను ప్రజలందరూ ప్రతి రోజూ క్రమంతప్ప కుండా చేసినట్లయితే చాలా ఆరోగ్యంగా ఉంటారన్నారు. యోగా చేసినట్లయితే రోగనిరోధక శక్తి పెరుగుతుందని, దీనితో పలు రకాల జబ్బుల నుండి మనల్ని మనంకాపాడుకోవచ్చన్నారుఎండలో వ్యాయాయం చేస్తే శరీ రానికి విటమిన్ డి లభిస్తుందని, ప్రజల ఆరోగ్య పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు యోగాంధ్ర కార్యక్రమాలను తీసుకొ చ్చాయన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పర్యటక శాఖ అధికారి గౌరీ, డి ఆర్డిఎపిడి శ్రీదేవి, డిఎస్డిఓ బాలాజీ, పలమనేరు ఆర్డిఓ భవాని, బోయకొండ గంగమ్మ దేవ స్థానం ఈఓ ఏకాంబరం, చౌడేపల్లి తహసి ల్దార్ హనుమంతు నాయక్, ఎంపీడిఓ లీలా మాధవి ప్రజా ప్రతినిధులు, మహిళలు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## బానోదయ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్

## నలుగురు విద్యార్థులకు షైనింగ్ స్టార్ అవార్డు



**ఎస్ ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 09:**
చిత్తూరు నాగయ్య కళాక్షేత్రంలో సోమవారం 2025 సంవత్సరంలో షైనింగ్ స్టార్ అవార్డులను చిత్తూరు ఇన్చార్జి మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ చేతుల మీదుగా విద్యార్థులకు అవార్డులను అందించారు ఇందులో భాగంగా గంగాధర్ నెల్లూరు మండలం ఎట్టెరి శ్రీభానోదయ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో సైనింగ్ స్టార్ అవార్డు నలుగురు విద్యార్థులు అందుకున్నారు వారిలో మహిమ, కుమార్, జోష్ణ, జైష్ణవి అనే విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించడంతో వీరు నలుగురు సైనింగ్ స్టార్ అవార్డును జిల్లా ఇన్చార్జి మంత్రి రాంప్రసాద్ రెడ్డి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ప్రభుత్వ విప్ ఎంఎల్ఏ డాక్టర్ థామస్ ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ చేతుల మీదుగా అందుకున్నారు ఈ కార్యక్రమంలో బానోదయ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ నాగేశ్వరరావు ప్రిన్సిపాల్ లావణ్య ఇంచార్జ్ ప్రిన్సిపాల్ మౌనిక, ఉపాధ్యాయురాలు భారతి కీర్తి ,షర్మిల, మోహన, కవిత, దుర్గా, కోమల పుష్ప, వందన, విజయలక్ష్మి, లక్ష్మీ జగదా ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కుప్పం ప్రభుత్వ వృత్తి విద్య జూనియర్ కళాశాల ఓ. ఏ .గ్రూపు చెందిన విద్యార్థినులకు

## ప్రతిష్టాత్మకమైన షైనింగ్ స్టార్ అవార్డ్స్ 2025ను

## అందజేసిన మంత్రి కలెక్టర్

**కుప్పం ,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 09:**









ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ సంవత్సరం నుండి ప్రవేశపెట్టిన ప్రతిభా పురస్కారాలకు సంబంధించి, ఇంటర్మీడి యట్ లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సైనింగ్ స్టార్స్ పేరుతో సోమవారం రోజు చిత్తూరులోని నాగయ్య కళాక్షేత్రంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, కలెక్టర్ సుమిత్ కుమార్,ఎమ్మెల్యేలు చేతులు మీదుగా కుప్పం ప్రభుత్వ వృత్తి విద్య జూనియర్ కళాశాల లోని ఓ ఏ గ్రూప్ కు చెందిన విద్యార్థులు1000 మార్కులకు గాను980 మార్కులు సాధించిన ఆర్. లలిత కుమారికి,1000 మార్కులకుగాను తమను 76 మార్కులు సాధించిన వి.సుష్మితకు షైనింగ్ స్టార్స్ అవార్డు2025 తో పాటు 20,000 రూపాయల నగదు బహుమతితో పాటు మెడల్ మరియు ప్రశంసా పత్రాన్నిఅందజేసి సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లలోని విద్యార్థులు అసాధారమైన ప్రతిభను కనబరిచి రాష్ట్ర స్థాయిలో అత్యున్నతమైన ఫలితాలను సాధించారన్నారు. అదేవిధంగా షైనింగ్ స్టార్స్ అవార్డు పొందిన విద్యార్థినిలు మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ , ప్రైవేటు జూనియర్ కళాశాలలో ఒక్క ప్రభుత్వ వృత్తి విద్య జూనియర్ కళాశాలలో లోని ఓ ఏ గ్రూపు కు చెందిన ఇద్దరికీ షైనింగ్ స్టార్స్ అవార్డు రావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. అదేవిధంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కి కృత జ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎమ్మెల్యేలు,జిల్లా వృత్తి విద్యాధికారి, అధ్యాపకులు జగదీష్ బాబు పాల్గొన్నారు.

# రోడ్డుపైనే పారవేస్తున్న కోడివ్యర్థాలు



**గంగవరం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 09:**
పలమనేరు నియోజకవర్గం గంగవరం మండలం మేలు మై క్రాస్ వద్దగల చెరువు దగ్గర కోడి వ్యర్థాలను పడవ వేయడంతో చెరువులోని నీరు కలుషితమవు తుందని అలాగే దుర్వాసన వస్తుండడంతో చుట్టు పక్కల ఉన్నగ్రామస్తులు ఇబ్బంది.పడుతున్నారు. అదేవిధంగా అటువైపుగా ప్రయాణించే ప్రయాణికులకు సైతం,ఈ దుర్వాసన సమస్యల మారుతుంది. సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకొని ఆ కోడి వ్యర్థాలను అక్కడ పడకుండా చేయాలని పలువురు గ్రామస్తులు కోరారు.

## గంగవరం మండలం ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద రోడ్డు ప్రమాదం



**గంగవరం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 09:**
పలమనేరు నియోజకవర్గం గంగవరం మండ లం ఫారెస్ట్ చెక్ పోస్ట్, వద్ద సుమారు రెండు గంటలప్రాంతంలో మదనపల్లి వైపు నుండి పలమనేరు వైపుకు టమాటాల లోడుతో వస్తున్న లారీని పలమనేరు వైపు నుండి మదన పల్లికి వెళ్తున్న కారు ఢీ కొట్టింది. ఈ సంఘటనలో ఎటువంటి ప్రాణనష్టం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

## యోగాంధ్రాకు సంబంధించి మండల స్థాయిలో యోగా అవగాహన ర్యాలీ

**గంగవరం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 09:**





యోగాంధ్రాకు సంబంధించిన మండల స్థాయిలో యోగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు విద్యార్థులు గౌరవ ప్రజా ప్రతినిధులు మండల స్థాయి అధికారులు గౌరవ పత్రిక విలేకరులు గ్రామపెద్దలు పోలీసు సిబ్బంది. విశ్రాంతి ఆర్మీ ఉద్యోగులు అందరూ హాజరై ర్యాలీని 8.గంటల నుండి 9.గంటల వరకు ర్యాలీనిర్వహించారు. ఎంపీడీవో. సురేష్ బాబు మాట్లాడుతూ. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఉదయం 8 గంటల నుండి తొమ్మిది గంటలకి ర్యాలీ నిర్వహించాము, యోగ 5.వేల సంవత్సరాల ముందు యోగా పుట్టింది జ్ఞానం అనేది యోగలో అంతర్భాగం శ్వాస ప్రక్రియ ఆత్మశక్తి కలయికే ఈ యోగ. ఈ యోగా వల్ల సమతుల్యము ఏకత్వము వస్తుంది ఆయుష్షు పెరుగుతుంది.మానవుని యొక్క ఆయుష్ నూరు సంవత్సరాలు నూరు సంవత్సరాలు తీరకముందే ఎన్నో రుగ్మతలతో మానవులు చనిపోతా ఉంటారు. ఇది చాలా దురదృష్టకరము దీనికి కారణం ఏమని వెతికితే,సనాతన ధర్మంలో యోగాను మర్చిపోవడం. ఇది ఒక కారణం, ఈ విషయాన్ని ఎవరిని ఆదర్శంగా తీసుకోవాలను కుంటే మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీని. మన ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని ఆదర్శంగా తీసుకోవాలా ,వీరిని ఎందుకు ఆదర్శంగా తీసుకోవాలంటే 75. సంవత్స రాలు వచ్చినా ఆరోగ్యరీత్యా మెరుగ్గా ఉన్నారు ఎందువల్ల అంటే వాళ్ల జీవన విధానంలో యోగ ఒక ప్రక్రియఅయిపో యింది.ఆహార విషయంలో కూడా మితాహారం తీసుకుని జీవన శైలి చేస్తున్నారు. ప్రజలందరూ కూడా ఈ యోగాన్ని నేరు కుని ఆరోగ్యవంతులు ఆయుష్మంతులు అవ్వండి అంటూ గంగవరం ఎంపీడీవో సురేష్ బాబు తెలిపారు.

# మామిడి రైతులను అన్ని విధాల ఆదుకుంటాం..

## ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ దిలీప్



**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 09:**
మామిడి రైతులను అన్నివిధాల ఆదుకుం టామని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అన్నారు సోమవారం గంగాధర్ నెల్లూరు మండలం గొల్లపల్లి జైన్ జ్యూస్ ఫ్యాక్టరీ యాజమా న్యంతో, రైతులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ థామస్ మాట్లాడుతూ మామిడి ఒక టనుకు ప్రభుత్వం 4000 రూపాయలు ఫ్యాక్టరీ యాజమాన్యం ఎనిమిది వేల రూపాయలు మొత్తం ఒక టన్నుకు 12 వేల రూపాయలు అందిస్తారని తెలిపారు. అలాగే రైతుల కు ఎటువంటి ఇబ్బంది, లేకుండా చూడాలని జైన్ ఫ్యాక్టరీమేనేజర్ దిలీప్‌కు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ తెలిపారు. మంగళవారం ఉదయం నుంచి జైన్ ఫ్యాక్టరీలో టోకెన్ సిస్టం ద్వారా మామిడి కాయలను తరలించవచ్చని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గంగా ధర్ నెల్లూరు మండల అధ్యక్షుడు స్వామి దాసు యాదవ సాధికార సమితి జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్, పెనుమూరు మండల అధ్యక్షుడు రుద్రయ్య నాయుడు నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ కిషన్ చంద్, కృష్ణమూర్తినాయుడు నియో జకవర్గ ఎస్సీ సెల్ కార్యదర్శి కుమార్ ఆర్.టి.ఐ జిల్లా అధ్యక్షుడు జయరాజ్ మాజీ సర్పంచ్ కుప్పయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో వేధింపులతోనే నేను ఆత్మహత్య చేసుకోవాలనుకున్న ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్





**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 09:**
ఎస్ఆర్ పురం ఎంపీడీవో వేధింపులు తట్టుకో లేక నేను ఆత్మహత్య చేసుకోవాల నుకున్నానని ఎగవకమ్మకండిగా ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్ ఆరోపించారు. సోమవారం ఉదయం ఎస్ఆర్ పురం మండలం ఎగవ కమ్మకండిగా ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్ ఆత్మహత్య యత్నం పాయిజన్ బాటిల్ తీసుకొని ఎస్ఆర్ పురం భారతం మీట్ట ఓవర్ హెడ్ ట్యాంక్ ఎక్కిన ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్ ఎగవ కమ్మకండిగా పంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్‌గా పది సంవత్సరాలు పని చేస్తున్నాను. ఎంపీడీవో మోహన్ మురళి నన్ను ఉద్దేశం పూర్వకం గానే నన్ను ఫీల్డ్ అసిస్టెంట్ గా తొలగించాడు. గత నెల 13వ తేదీ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్‌ను జాయిన్ చేసుకోండి అని ఆదేశాలు ఇచ్చిన ఎంపీడీవో నన్ను జాయిన్ చేసుకోలేదు. నా ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగం పోవడానికి కారణం ఎంపీడీవోని నా ఆత్మహత్యకు కారణంకూడా ఎంపీడీ వోనే అంటూ ఓవర్ హెడ్ ట్యాంక్ పైనుంచి వెంకటేష్ ఆరోపించాడు, నా భర్తకు ఏదైనా జరిగితే ఎంపీడీవో మోహన మురళి బాధ్యత వహించాలి అని ఎంపీడీవోతో వాగ్వాదానికి దిగిన వెంకటేష్ భార్యఎస్ఆర్ పురం ఎస్సై సుమన్, పోలీసులు సకాలంలో స్పందించి ఓవర్ హెడ్ ట్యాంక్ పై ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్ ను కు న్యాయం చేస్తాము అని సర్ది చెప్పడంతో ఓవర్ హెడ్ ట్యాంక్ నుంచి కిందికి తీసుకు రావడంతో వివాదం సర్దుమనిగింది.

## కాపు కమ్యూనిటీ కాంపౌండ్ వాల్‌కు

# 75 లక్షల రూపాయలు అందించిన సీఎం



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 09:**
కుప్పం కాపు కమ్యూనిటీ భూమి 2 ఎకరాల 46 సెంట్లకి కాంపౌండ్ వాల్‌కు 75 లక్షల రూపా యలు సాంక్షన్ చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి దీనికి సహక రించిన ఎమ్మెల్సీ శ్రీకాంత్ కుప్పం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పిఎస్ మునిరత్నంకి, డాక్టర్ సురేష్ కి, కడా.పిడి వికాస్ మర్మాత్‌కి కలెక్టర్‌కి మున్సిపల్ కమిషనర్‌కి కుప్పం నియోజకవర్గ శ్రీ కృష్ణ దేవరాయుల బలిజ సేవా సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదములు ఈ కార్యక్రమలో బలిజ అధ్యక్షులు పి. గోపినాథ్, నాయకులు మంజునాథ్, సోము, ప్రభాకర్ పాల్గొన్నారు.

# రాయితీపై ఊజీ బుట్టలు పంపిణీ

**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 09:**



కుప్పం నియోజకవర్గంలోని నాలుగు మండలాలలో రామకుప్పం రైతులకు రాయితీపై ఊజీ బుట్టలు ఉద్యానశాఖ ద్వారా రాయితీపైన పంపిణి చేసే మామిడి ఊజీ బుట్టలు సిద్ధంగా ఉన్నా యని ఉద్యానశాఖ అధికారిణి డింపు ప్రియ శ్రీ ,వింధ్య తెలిపారు. ఊజీ బుట్టలు కావలసిన వారు ఉద్యాన అధికారులను కానీ, రైతు సేవా కేంద్ర సిబ్బందిని కానీ సంప్రదించవచ్చు,ఒక ఊజీ బుట్ట 3 టాబ్లెట్స్ కలిపి రూ.11లకు ఇవ్వడం జరుగుతుంది. ఒక ఎకరానికి 8బుట్టలు చొప్పున గరిష్టంగా ఒక్కొక రైతుకు 40 బుట్టలురాయతీ పైన ఇవ్వడం జరుగు తుంది. రైతులు ఆధార్ కార్డు జిరాక్స్,1%దీ% లేదా ల్యాండ్ పాసుబుక్ జిరాక్స్ తీసుకురాగలరు.

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143